నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 05, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 15,23,847.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శుక్రవారం చిట్యాల, మండలంలోని వట్టిమర్తి , మున్సిపాలిటీ లో గల మల్లన్న గుట్ట దగ్గర వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు వడగండ్ల వానల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులు తీసుకువచ్చిన ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతినిత్యం రైతులకు బోనస్ నాణ్యమైన కరెంటు రైతు రుణమాఫీ రైతు భరోసా వంటి పథకాలను తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, చిట్యాల పిఎసిఎస్ చైర్మన్ సుంకర మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, కాటం వెంకటేశం ,గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య యాదవ్, బెల్లి సత్తయ్య, ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్, అద్దెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్



## - జిల్లా యస్పీ శరత్ చంద్ర పవర్



***నల్గొండ జిల్లా బ్యూరో***

మోటార్ సైకిల్‌లో దొంగతనానికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను శుక్రవారం అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. నిందితుల నుండి 24మోటార్ సైకిల్‌ల స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మోటార్ సైకిల్‌ల విలువ సుమారు రూ.18,20,000/- ఉంటుందని, నిందితుల నుండి 3 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఏ-1. పాలడుగు అశోక్, ఏ-2 ఏర్పుల పరశురాములు, ఏ-3 బోడ సాయిరాం కేసు యొక్క వివరాలు ఈ మధ్య కాలములో నకిరేకల్ పట్టణ పరిధిలలో మోటర్ సైకిళ్ళ వరుస దొంగతనాలు జరుగుతున్నందున నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశాల మేరకు నల్లగొండ డిఎస్‌పి శివరాంరెడ్డి పర్యవేక్షణలో నకిరేకల్ సి.ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో నకిరేకల్ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్, యస్.ఐ లచ్చిరెడ్డి, శ్రీను, సురేష్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లులు 100 డయల్ సిబ్బందితో నకరేకల్ టౌన్ లోని ఇందిరా గాంధి బొమ్మ చౌరాస్తా వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా, సాయంత్రం 6 గంటల సమయంలో ఒక ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ టిఎస్ 05 ఇపి 6553 నెంబర్ గల దాని మీద పాలడుగు అశోక్, ఇంకొక నెంబర్ ప్లేట్ లేని స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ మీద ఇద్దరు వ్యక్తులు తిప్పర్తి రోడ్ వైపు నుండి వస్తుండగా, అట్టి రెండు మోటార్ సైకిళ్లను ఆపి డాక్యుమెంట్లు, లైసెన్స్‌లను చూపమనగా, వారి వద్ద లేవని చెప్పినందున, మొదట మోటార్ సైకిల్ టిఎస్ 05 ఇపి 6553ను ఇ చాలాన్ యాప్‌లో చెక్ చేయగా, ఇట్టి నెంబర్ గ్లామర్ మోటార్ సైకిల్‌దిగా చూపించినది. బైక్ వేరే, నెంబర్ వేరే వుండగా అనుమానం వచ్చి వారిని విచారించగా అట్టి మోటార్ సైకిల్ నడుపుచున్న వ్యక్తి పాలడుగు అశోక్ తాను అట్టి మోటార్ సైకిల్‌ను నకరేకల్‌లో దొంగతనం చేసినాడని, అట్టి మోటార్ సైకిల్‌కు వున్న టిఎస్-05-ఇటి-3097 నెంబర్ ప్లేట్ ను తీసి వేసి తన వద్ద వున్న మోటార్ సైకిల్ కి పరశురాములు యొక్క గ్లామర్ బైక్ నెంబర్ ప్లేట్ ను బిగించి ఎవరికి అనుమానం రాకుండా తిరుగుచున్నాడని అన్నారు. పాలడుగు అశోక్, ఏర్పుల పరశురాములు, బోడ సాయిరాంలను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

# రైతులు ధైర్య పడవద్దు

## ప్రభుత్వపరంగా సహకారం అందిస్తాం



భువనగిరి, మేజర్‌న్యూస్ : రైతులు ఎవరు కూడా ధైర్య పడవద్దు అని ప్రభుత్వం ద్వారా సహకారం అందిస్తామని, జిల్లాలో కురిసిన అకాల వర్షం,ఈదురు గాలులు, వడగళ్ల వానతో, నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెంది, అధైర్య పడవద్దని, జిల్లా కలెక్టర్ హనుమంతు రావు రైతులకు భరోసానిచ్చారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, దయ్యం బండ, మర్రికుంట తండాలో నిన్న కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులు, వడగళ్ల వానకు వరి చేనులు, మామిడి తోటలు కాయగూరల పంటలు, మిర్చి వంటి కొన్ని రకాల పంటలు వేసినందున్న చేతికి వచ్చిన పంటలు రైతులు నష్టపోవడంతో జిల్లాలో కొన్ని ఎకరాల పంటలు నష్టపోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన పంట పొలాలు, తోటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన వరి పంటలు అకాల వర్షాల వల్ల రైతులు ఎన్నో ఎకరాలు నష్టపోయారని దానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామాలలో క్షేత్రస్థాయిలో పంటలను, తోటలను పరిశీలిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నష్ట పోయిన ప్రతి రైతు యొక్క వివరాలు నమోదు చేసుకొని ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్యనాయక్, హార్టికల్చర్ అధికారి సుభాషిణి, యంపిడిఓ, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా మార్చేందుకు కృషి

## కళాశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి






కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ కెఆర్ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం జరిగిన కళాశాల వార్షికోత్సవం, క్రీడల దినోత్సవం

మిగతా 3లో

సూర్య

05-04-2025 శనివారం

# సన్న ధాన్యానికి బోనస్ ఇస్తామని బోగస్ మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం

## – మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి విమర్శ





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : సన్న ధాన్యానికి రైతులకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ మాటలు చెప్పిందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని మేడారం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ జీవధ్వజ, ముత్యాలమ్మ దేవాలయాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఆరోగ్యంగా ఉండాలని దేవుడిని కోరుకున్నట్లు తెలిపారు.మాజీ సిఎం కేసీఆర్ దేవాలయాలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చా రన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట మంచిందని, బోనస్ ఇస్తామంటూ కాంగ్రెస్ బోగస్ మాటలు చెప్పిందన్నారు. రాష్ట్రంలో ఒక్క వరి గింజకు కూడా బోనస్ పడలేదని, తెలంగాణకు ఊపిరి అయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటిలో రాత్రికి రాత్రే విధ్వంసం సృష్టిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో 7.5శాతం చెట్లను పెంచితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్క రాత్రిలోనే 100 ఎకరాల్లో చెట్లను సమూలంగా తీసేశాడని, దీనిపై ప్రశ్నిస్తే విద్యార్థులను అని కూడా చూడకుండా పోలీసులు ఈడ్చుకెళ్లారని ఆరోపించారు. రైతుబంధు పడలేదని, రుణమాఫీ చేయలేదని,బోనస్ జాడే లేదన్నారు.ఇదేనా రైతుల పట్ల మీకున్న విజ్ఞత అని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోతే కేటీఆర్‌పై డ్రోన్ ఎగరవేత కేసు ఎలా పెట్టారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు పంటలు పూర్తి కాగా ధాన్యం ఎంత కొనుగోలు చేసిందో లెక్కలు లేవన్నారు.వ్యవసాయ అధికారులకు ఫోన్ చేస్తే స్పందనే లేఉదన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రతిరోజు సాయంత్రం పంట కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించా మన్నారు. ప్రస్తుతం సిఎం, మంత్రుల్లో సంపాదన విషయంలో పోటీ ఉంది తప్ప పాలనపై దృష్టిలేదని విమర్శించారు.ప్రభుత్వం ఏ ఎన్నికలు పెట్టిన ప్రజలు బుద్ధి చెప్పేదా ఖాయమన్నారు. ఎన్నికలకు పోయేందుకు కాంగ్రెస్‌కు ధైర్యం లేదన్నారు. కులగణన విషయంలో బీసీఆలను మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా బీసీలకు కేసీఆర్‌కు పట్టం కడతారని పేర్కొన్నారు. సిఎం, మంత్రులు,ఎమ్మెల్యేల పర్యటనకు బిఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టులు చేస్తున్నారని, అరెస్టులు లేకుండా పర్యటించే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు,డిసిసిబి డైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంజమూరి రాములు, హుజూర్‌నగర్ జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు,రాపోలు నవీన్‌కుమార్, చిత్తలూరి సైదులు,చిట్యాల శ్రీను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టర్ మూసా అలీఖాన్‌కు అరుదైన గౌరవం

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః ఉభయ రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టణానికి నటుడు నిర్మాణ సామాజిక వేత్త మూసా అలీఖాన్‌ను సినీ నటులు జెమిని సురేష్, దిల్ రమేష్, జూనియర్ చంద్రబాబునాయుడు,జూనియర్ పవన్‌కళ్యాణ్, దర్శకులు బాబ్జీ, మోడల్ సృజన, గుండమ్మ కథ సీరియల్ మోక్ష, జబర్దస్ నటులు,సినీతారలు, వంశీఛానల్ అధినేత డాక్టర్ వంశీకృష్ణతో పాటు శ్రీ విఘ్నేశ్వర సొసైటీ శ్రీధర్‌నాని, యాంకర్ నేహా మౌనికతో పాటు అభిమానులు ఘనంగా సత్కరించారు.

# గుట్టలో ఉచితంగా శివాజ్ఞ సినిమా ప్రదర్శన



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట బ్రహ్మకుమారి సంస్థ నాగలక్ష్మి అక్కయ్య వారి బృందం ఆధ్వర్యంలో సినిమా ప్రదర్శన, ఈవర్తమాన సమయంలో హింస అనేటికత్వము స్వార్థము ప్రకృతిక వైపరీత్యాలు ఇన్ని పెరుగుతున్నటువంటి సమయంలో మానవులలో భక్తి భావం పెంపొందించుటకు ఈశ్వరుడు పట్ల ఉన్న భక్తిని కృతజ్ఞతలు తెలుపుటకు మానవజన్మను సఫలం చేసుకొనుటకు లక్ష్మీ టాకీస్ యాదగిరిగుట్ట లోపల శివా జ్ఞానే సినిమాని ఉచితంగా యాదగిరిగుట్ట భక్తులం దరికీ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పోస్టులను కూడా విడుదల చేశారు. స్థానికంగా బడుగు మల్లేశం, వెంకట్ రెడ్డి, నరసింహ, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మున్సిపల్ 8వ వార్డు గౌరవ సభ్యులు ఫ్రెండ్స్ రాజీవ్ యూత్ అధ్యక్షులు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా గుండ్లపల్లి గ్రామ యువకులు స్దానిక గుండ్లపల్లి గౌడ సంఘం హాల్‌లో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సంధర్భంగా స్తానిక యువకులు మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామంలో ఎవరికి ఆపదవచ్చినా శుభకార్యం జరిగినా ముందుగా గుర్తువచ్చే పేరు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ ఆడబిడ్డ పెండ్లికి అన్నలా సాయం చేయడం, ఏ ఇంట్లో అయినా విషాదం జరిగితే ఆర్థిక సాయం చేయడం ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ సేవా దృక్పథంకు నిదర్శనం గుండ్లపల్లి గ్రామంలో తను ఇప్పటికీ సుమారు 150మంది ఆడబిడ్డల వివాహానికి, అలాగే 100మంది అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేయడం, తను గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని నెరవేర్చడం. మంచి మనసున్న మారాజు అంటారు. గుండ్లపల్లి గ్రామంలో ఇలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అంటున్న గ్రామస్తులు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ జన్మదిన వేడుకలు కార్యక్రమంలో ఫ్రెండ్స్ రాజీవ్ యూత్ సభ్యులు, స్టార్ ఇందిరా యూత్ సభ్యులు, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభం



చిట్యాల, మేజర్‌న్యూస్ : వేసవిలో బాటసారులకు దాహార్తిని తీర్చడం అభినందనీయం అని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి మెయిన్ రోడ్డులో ఎమ్‌పిఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎల్ పరిశ్రమ ప్రతినిధులు వినయ్ రెడ్డి, మోహన్, పల్లవి, ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి, బూరుగు వెంకన్న, సిరిపంగి సంజీవ, నర్రా నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారం అగ్రికల్చర్ యూనివర్సిటీ మారదు

## మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టడం జరిగినది. మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే భగత్ త్రిపురారం అగ్రికల్చర్ యూనివర్సిటీ త్రిపురారం నుంచి వెళ్ళిపోతుందని దుష్ప్రచారం చేయడం జరుగుతున్నది. అలా చెప్పటం సమంజసం కాదు. మా నాయకుడు జానా రెడ్డి అఖిలపక్షంతో మాట్లాడి పొలాల్లు ఉన్న రైతులతో మాట్లాడి ఒప్పించి అగ్రికల్చర్ యూనివర్సిటీని తెప్పీయడం జరిగినది. మాజీ ఎమ్మెల్యే భగత్ తప్పుడు ప్రచారం చేయడం సబబు కాదని తెలియపరుస్తున్నాము. నాగార్జునసాగర్ అభివృద్ధి మీద మాట్లాడండి స్వాగతిస్తాం. కానీ పర్సనల్ గా మాటలు మాట్లాడటం. రాజకీయ లబ్ది అవసరాల కోసం మాట్లాడటం మంచిది కాదు. ఈ ప్రాంత అభివృద్ధి సంక్షేమ ఫలాలు తెచ్చి అభివృద్ధి చేసింది మా జానారెడ్డి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హౌస్ పెద్ద అభివృద్ధి గురించి సలహాలు సూచనలు ఇచ్చేటప్పుడు హౌస్ నుంచి బయటికి వెళ్ళటం జరిగింది. ఎక్కడికి వెళ్తున్నారు అనడం సహజం. ఒక వ్యక్తి యాక్సిడెంట్ అయి చావు బతుకుల మధ్య ఉంటే అది మెసేజ్ పెట్టడం జరిగినది. అప్పుడు బయటికి వస్తున్నప్పుడు ఎందుకు వెళ్తున్నారు అని అనడం తప్పు కాదు. అసలు విషయం తెలుసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధపడటం జరిగినది. నాగార్జునసాగర్ నియోజకవర్గం వ్యక్తీ యాక్సిడెంట్‌తో బాధపడుతున్నాడని తెలుసుకొని వచ్చి హాస్పటల్లో మంచి మెరుగైన వైద్యం చేపించి కాపాడటం జరిగినది. మీరు మీ తండ్రి చేసిన అభివృద్ధి ఏమీ లేదు. జానారెడ్డి చేసిన అభివృద్ధి నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. అగ్రికల్చర్ యూనివర్సిటీ త్రిపురారం లోనే ఉంటుంది ఎక్కడికి వెళ్లదని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు నారాయణ గౌడ్, త్రిపురారం మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్, బిట్టు రవి,నకరికంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ ఎంపికైన విద్యార్థులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎక్స్ ఫ్లోరా ఒలంపియాడ్ 2024- 25 వ సంవత్సరమునకు ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివిలక్ష్మీనారాయణ, రాజు సంఘవి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులు పి దీక్షిత, పి హాసిని, వి రిషిక బహుమతులు అందుకున్నారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ హరిశంకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# చింతగూడెం స్కూల్‌కు 40 వేల రూపాయల కంప్యూటర్లు బహుకరణ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండల పరిధిలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు,తాము చదివిన పాఠశాలకు కృతజ్ఞతగా రెండు కంప్యూటర్లను శుక్రవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తమ ఊరి బడిని అభివృద్ధి పరుచుకోవాలన్న ఆలోచన చిన్న వయసులోనే పిల్లలకు కలగడం అభినందనీయం అన్నారు. సుమారు నలభై వేల విలువ చేసే కంప్యూటర్లను అందించిన విద్యార్థులను అభినందించారు. సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఆస్తుల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం. డి పాషా, పురం వెంకటయ్య, పేర్ల వెంకటేశ్వర్లు, దూసరి మధు, ఉమాదేవి, ఎండి మోహియుద్దిన్, సుజాత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకంతో ఉపాధి అవకాశం

## నిరుద్యోగులు రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నగారి ప్రీతం



భువనగిరి, మేజర్‌న్యూస్ : యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం గొప్ప వరమని, రాజీవ్ యువ వికాసం ద్వారా ఆరు వేల కోట్లు రూపాయలు లబ్ది దారులకు అందించనున్నట్లు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారి గారి ప్రీతం అన్నారు. శుక్రవారం ఆయన భువనగిరి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తు కేంద్రాన్ని ఆర్డీవో క్రిష్ణారెడ్డి, తహశీల్దార్ అంజిరెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నిరుద్యోగ యువత భవిష్యత్తు కోసం ఏనాడూ ఆలోచించలేదని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులపై ప్రత్యేక దృష్టి సారించి అంచలు, అంచేలుగా ఎదిగేందుకు వారికోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆత్మవిశ్వాసం కలిగిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రతి యువతకు ఇదొక ఆదర్శమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు అందించడంలో నిర్లక్ష్యం చేసిందని అందుకే మా ప్రజా ప్రభుత్వం భవిష్యత్ తరాలకు అందించటానికి ఏ సమస్య లేకుండా రేషన్ కార్డులు ఉన్న వారికి ఆదాయం సర్టిఫికెట్ లేక్కున పర్వాలేదని, అలాగే రేషన్ కార్డులు లేని వారికి ఆదాయం సర్టిఫికెట్ తో వారికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. మీసేవ నిర్వాహకులు సర్టిఫికెట్లు ఇవ్వడంలో జాప్యం చేసి,అధికంగా డబ్బులు వసూలు చేస్తే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఈడీ శ్యాంసుందర్, భువనగిరి ఇన్చార్జి తాసిల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాత రమాబాయి, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆదర్శ దంపతులు మాత రమాభాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌ల ఆశయాలు కొనసాగిద్దాం. దళిత సంఘాల నాయకులు ప్రపంచంలోనే గొప్ప ఆదర్శ దంపతులు మాత రమాభాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌లు అని వారి ఆశయాలు కొనసాగించాలని దళిత సంఘాల నాయకులు అన్నారు. మాత రమాభాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌ల పెళ్లి రోజు సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన అనంతరం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వెనుక రమాభాయి త్యాగం ఎంతో ఉన్నదని, అంబేద్కర్ ప్రతీ పనిలో రమాభాయి సహకారం ఉన్నదని ఆమెచేసిన త్యాగం జాతి మరువదని అన్నారు. ఆమహనీయుల త్యాగాలు, ఉద్యమాలు, ఆశయాల స్ఫూర్తితో కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు, సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్,బొడ్డు కృష్ణయ్య బాసాని మహేందర్, చిలివేరు రమేష్, బొట్ల రమేశ్, బండారు శివశంకర్, గోపి మహేష్, భూషపాక మనీష్, గాయపక పృధ్వి దర్గాయి గణేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్‌గా

# సర్టిఫికెట్ పొందిన కరకాల సుదర్శన్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని హోటల్ గ్రాండ్ మినార్వ్ లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యక్తుల నైపుణ్యతకు సంబంధించిన 50 రోజుల ఆన్ లైన్, రెండు రోజుల ఆఫ్ లైన్ సెషన్ ట్రైన్ ది ట్రైనర్ శిక్షణ అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ భువనగిరి పట్టణానికి చెందిన ఎల్ఐసిలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి కరకాల సుదర్శన్‌కు ఇంపాక్ట్ ఇంట ర్నేషనల్ అధినేత, ఫౌండర్, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ నటుడు, వక్త, రచయిత, మోటివేషనల్ స్పీకర్ కె.వి ప్రదీప్‌తో పాటు ఇంపాక్ట్ నేషనల్ సెక్రెటరీ రామచంద్రుడు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కే.మాధవి, ఎల్.రమేష్, మహేందర్, వి.వి రమణ, విజయ్, శివ మెంటార్స్ కో మెంటర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కరకాల సుదర్శన్ మాట్లాడుతూ నేటి సమాజంలో చాలా మంది యువతీ, యువకులు విద్యార్థి దశలో వారి యొక్క జీవిత లక్ష్యాలను ఎంచుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని వాళ్లకు తెలియకుండా వాళ్లలో ఉన్న టువంటి సృజనాత్మకతను వెలికితీయడానికి టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు సంబంధించిన శిక్షణ తరగతులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలలో మున్ముందు నిర్వహిస్తామని, సమాజంలో నెలకొన్నటు వంటి బాల్య వివాహాలు మహిళలపై అత్యాచారాలు ఇవిటీజింగ్, డ్రగ్స్ తదితర అభివృద్ధికి నిరోధక అంశాలపై అవగాహన కల్పించి విద్యార్థులను, ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసే దిశగా ప్రస్తుతం నేటి యువత సెల్ ఫోన్లకు బానిసలు అయ్యారని మత్తు పదార్థాలకు బానిసలై అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిని భౌతికంగా దండించడానికి బదులు మానసికంగా మార్చేందుకు ఆర్ట్ ఆఫ్ పేరేంటి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యువతను సన్మార్గంలో నడిపే దిశగా ఈ క్లాసుల్లో శిక్షణ మాకు శిక్షణ ఇవ్వడం జరిగింది. మాకు ఈ శిక్షణ కాలంలో సహకరించినటువంటి మా టీం మెంటార్స్ కోమెంటార్స్ అందరికీ కూడా పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ స్వ చ్ఛందంగా పని చేస్తుందని తెలంగాణ పాఠశాలల, కళాశాల యజమాన్యం మా సేవలను ఎప్పుడైనా ఉపయోగించుకోవచ్చని, ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా మార్చేందుకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్‌గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్‌తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని, వాటి నుంచి బయట పడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవ్ కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, రిటైర్డ్ టీచర్ ఎం.రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్ ఎస్కే బషీర్, అధ్యాపక బృందం పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు





కోదాడ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడుకున్న నాణ్యమైన సాంకేతిక విద్యను అందించటమే కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థినిలు స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉద్యోగం ఉపాధి కల్పించే విధంగా విద్యను అందించడమే కళాశాల ధ్యేయమన్నారు. కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల అని రెండు దశాబ్దాల నుండి వందలాది మంది విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని నేడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారని,వారిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు మాట్లాడుతూ కళాశాలలోని వసతులను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ మాట్లాడుతూ కళాశాలలో చదువులతోపాటు కరికులం కోకరికులం అంశాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో అర్హత కలిగిన విద్యార్థులతో పాటు ల్యాబ్లు డిజిటల్ లైబ్రరీ వంటి సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడీలు ఎన్ రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, జనార్ధన్, శివాజీ, ఎజాజ్ అధ్యాపకులు, విద్యార్థినులు, పాల్గొన్నారు.

సూర్య



# ప్రతి బస్ పట్టణ బస్టాండ్ నుండి వెళ్ళాలి

### సిపిఐ పట్టణ కమిటి ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎంకి వినతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్టకు వచ్చే ప్రతి బస్సు, యాదగిరిగుట్ట నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రతి బస్సు పట్టణ బస్టాండ్ నుండి వెళ్లేలాగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ డిఎం మురళి కృష్ణకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కలేపల్లి మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా యాదగిరిగుట్టకు వచ్చే బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లకుండా రోడ్డుపైనే ప్రయాణికులను దింపి కొండపైకి వెళ్లే బస్టాండ్ దగ్గర వెళ్తున్నాయని అందువల్ల ప్రయాణికులు, స్థానిక ప్రజలు, భక్తులు రోడ్డుపైన ఆపి తొందరగా వెళ్లడం వలన ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. యాదగిరిగుట్ట దర్శనానికి వచ్చే భక్తులకు కొండపైకి వెళ్లే బస్టాండ్ దగ్గర ఆపడం వలన అక్కడ ఎలాంటి వసతులు లేక మళ్ళీ తిరిగి పట్టణానికి రావడం జరుగుతుం దన్నారు. కాలినడకన వెళ్లే భక్తులు కూడా అక్కడి నుండి మెట్ల దారికి నడుచు కుంటూ వస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు యాదగిరిగుట్ట మండల ప్రజలు,రాజపేట మండల ప్రజలు బస్సులు పట్టణ బస్టాండ్ లో ఆపక పోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. పట్టణం నుండి వెళ్లే ప్రతి బస్సు కూడా ఇక్కడి నుండి వెళ్లే లాగా చూడాలని అన్నారు. అంతేకాకుండా పాత బస్టాండు కొత్త బస్టాండ్ అని ప్రచారం చేస్తున్నారని అలా కాకుండా యాదగిరిగుట్ట పట్టణానికి ఉన్న బస్టాండు అక్కడ ఉన్నది కేవలం కొండపైకి వెళ్లే బస్టాండ్ అని పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ అని ప్రచారం చేయకూడదని కోరారు. డిపో మేనేజర్ గారు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనీ పక్షంలో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు మాటూరి మల్లయ్య, నాయకులు తుమ్మల ఇస్తారి, సామల శ్రీను, శంకర్,ఆర్ మహేందర్, మల్లు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

### హెచ్‌సీయు భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించొద్దు



### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

మోతే, మేజర్‌న్యూస్ : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో భాగంగా బుల్డోజర్లతో అక్కడి చెట్లను తొలగించి, భూమిని చదును చేసి, జంతువులకు తీవ్ర ఇబ్బంది కల్గించే చర్యలకు పాల్పడుతున్నది. దీన్ని వ్యతిరేకించిన విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులు, అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపింది. ఈ నేపథ్యంలో ఇట్టి భూమిలో చెట్ల తొలగింపు, చదును చేయడం వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదు లు శుక్రవారం ఒక ప్రకటన అన్నారు. ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని ఈ భూములను వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించు కోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్యత్‌లో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు, ప్రజా సంఘాలు, ప్రజలు తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

# మోడల్ స్కూల్ అభివృద్ధి నిధులపై విచారణ జరపాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు మంజూరైన అభివృద్ధి నిధులపై పూర్తిస్థాయి విచారణ చేయాలని తెలంగాణ ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి పిఆర్ఆర్ పౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగరావు, మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణులు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా శుక్రవారం వారు మోడల్ స్కూల్‌ను సందర్శించి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా అభివృద్ధి కోసం విద్యార్థులకు నాన్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక నిధులను వెచ్చించి కాలిగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి తోడ్పాటును అందిస్తుంటే ఇక్కడ మాత్రం నిధులు సక్రమంగా ఖర్చు చేయకుండా బ్యాంక్ ఖాతా టెక్నికల్ ప్రాబ్లం సాకుతో గత ఏడాది నిధులను వెనుకకు మళ్లించి ఈ ఏడాది వచ్చిన నిధులను ఖర్చు చేయకుండా చోద్యం చూస్తున్న ప్రిన్సిపాల్ పై విద్యా శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో తరగతి గధులకు కిటికీలు లేవు విద్యార్థిని విద్యార్థులు బాత్రమ్స్‌కు వెళ్లాలంటే వెంటిలేషన్ లేకపోవడం కోతుల భయంతో ఒకరిని ఒకరు తోడు తీసుకపోయే పరిస్థితి దాపురించ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కేర్ టెకర్ లేకపోవడంతో విద్యార్థినులకు ఏదైనా సమస్య జరిగితే బయటకు వచ్చి ఇతరులను సహాయాన్ని ఆసుపత్రి కి వెళ్లే దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్ ప్రారంభించినప్పటి నుండి ఎంత ప్రిన్సిపల్ మారిన మా విద్యార్థుల తల రాతలు మారడం లేదు దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ వైపల్యామా లేక పర్యవేక్షించే విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యమా అని కారకులు ఎవరని అన్నారు. ఇప్పటికైనా విద్యా శాఖ ఉన్నత అధికారులు తక్షణమే విచారణ చర్యలు చేపట్టి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మోడల్ స్కూల్ కు కేటాయించిన నిధులపై పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహేందర్, కర్నాటి శివ గౌడ్, రాము విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ, మేజర్‌న్యూస్ : వేసవికాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైటెక్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ట్రస్టు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్య అవసరాల కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి ప్రజలు, బాటసారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో నేటి నుండి వేసవి కాలం పూర్తయ్యేంతవరకు తాగునీరు పంపిణీ చేయడం హర్షణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, కిట్స్ మహిళా కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఓరుగంటి కిట్టు, ఉపాధ్యక్షులు యధా సుధాకర్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వేంపాటి వెంకటేశ్వరరావు, యాదా శ్రీనివాస్, పందిరి సత్యనారాయణ, ప్రకాష్ రావు, ఓరుగంటి ప్రభాకర్, రాయపూడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవము, రథోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల వేణుగోపాల్ స్వామి (ఆంజనేయ స్వామి గుడి) శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం, రథోత్సవము, జాతర గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల్ స్వామి గుడి ఆలయ కమిటీ చైర్మన్ అంగరేకుల గోపాల్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, పాలకుర్ల కృష్ణ, ముడిగ మల్లేష్, బాదేపల్లి నిరంజన్, గ్యార పోశయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి ముస్తాబవుతున్న దేవాలయాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమికి చింతపల్లి మండల వ్యాప్తంగా దేవాలయాలను ముస్తాబు చేస్తున్నారు. ఆయా ఆలయ కమిటీ చైర్మన్లు ,కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలేపల్లి రాంనగర్‌లో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సిద్దగోని కృష్ణ గౌడ్ తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు దొంతగోని చిన్న యాదయ్య గౌడ్, ఉకొండ యాదగిరి గౌడ్, కాసోజు ప్రేమానంద చారి, మో గతాల గణేష్ గౌడ్, దొంతగోని నరేష్ గౌడ్, పిట్టల మహేష్ ముదిరాజ్, జమ్ముల శివ గౌడ్, దొంతగోనీ శివ గౌడ్, దొంతగోని గణేష్ గౌడ్, కాసుల కిరణ్, గౌర సభ్యులు మాజీ ఉపసర్పంచ్‌లు దండుగుల యాదయ్య గౌడ్, నక్కనమోని మల్లయ్య యాదవ్, ఈరటి పద్మ శేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వరనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, కమిటీ సభ్యులు తెలిపారు.

# దేవాలయానికి విరాళం

### – వీరారెడ్డి

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ కంతమహేశ్వర స్వామి, సురమాంబ, దేవి ఆలయం రేణుక ఎల్లమ్మ వన మైసమ్మ, శివలింగం, నంది, వినాయకుడు, కౌండిన్య మహర్షి, పోతురాజు, కలకోడిపుంజు, ఈ విగ్రహాలకు దేవాలయానికి విరాళంగా ఒక లక్ష 35 వేల రూపాయలు శుక్రవారం ఇచ్చిన మాజి ఎంపిటిసి సోమిరెడ్డి వీరా రెడ్డి బాబు, ఈ గుడి పూజా కార్యక్రమాలు ఏప్రిల్ 15 తారీకు నుండి 20 తారీకు వరకు జరుగును కావున చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ నెల 18వ తారీఖు నాడు ప్రతిష్ట అన్నదానానికి అందరూ రావాలని నారాయణగూడెం గ్రామ గౌడ సంఘం కోరారు.



# సన్న బియ్యం పంపిణీ


## - దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

## - మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలో డీలర్ పల్స శంకరయ్య గౌడ్ రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎమ్మెల్యే బాలునాయక్ పిలుపుమేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ బృహత్తర కార్యక్రమం పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు.రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతొ రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఇది పేదల ప్రభుత్వం అని పేదలకు ప్రతి పథకం అందే విధంగా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు కూడా ధనికులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.కాంగ్రెస్ అంటేనే సంక్షేమ పథకాలకు పుట్టినిల్లని, పేదలకు కన్నతల్లి లాంటిదని అన్నారు. ఇంకా మున్ముందు ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, అధికారులు ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఐ సతీష్, మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు గిరి ఈదయ్య గౌడ్, పులికంటి సుధాకర్, బెజవాడ శంకర్ గౌడ్ నాగటి హరీష్, అన్నపు రెడ్డి వెంకటయ్య, గాదెపాక నాగార్జున, నెల్లికంటి బాల్‌రాం, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** చింతపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. లబ్ధిదారులకు స్వయంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు పదేండ్లు లక్షల కోట్లు అప్పులు చేసి ఇష్టారాజ్యంగా రాష్ట్రాన్ని దోపిడీ చేసుకొని ,ఎవరికి ఎలాంటి బిల్లులు చెల్లించకుండా పెండిగ్‌లో పెట్టి పోతే పదేండ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని గాడిలో పెడ్తూ రాష్ట్రాని ప్రగతి పథంలో నడిపిస్తూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికలతో 2025 - 26 బడ్జెట్ రూపొందించి ప్రజా పాలన సాగిస్తున్నాం అని అన్నారు. గ్రామంలోని ఆడబిడ్డల భద్రత, శ్రేయస్సు కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆత్మీయ భరోసా పథకం ద్వారా వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలియజేశారు. అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. రేషన్ కార్డుల ద్వారా వారికి నిత్యావసర వస్తువుల సరఫరా చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఇండ్లకు అర్హత పొందిన పేద కుటుంబాలకు గృహాల కల్పనలో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కళ్యాణాలక్ష్మి, షాది ముబారక్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. మా ప్రభుత్వం సంక్షేమ పరిపాలనకు నిదర్శనం. పేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకూడదు. ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు, ప్రతి అమ్మాయి జీవితాన్ని వెలుగులు నింపేలా చేయడం మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వద్త్య దేవేందర్



నాయక్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల. నాగభూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీలు హరినాయక్, మాస మంజుల భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచులు ముచ్చర్ల గిరి, అంగిరేకుల గోవర్దన్, నర్సిరెడ్డి, జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి. శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి గుండెమోని కొండల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు కాసారం శ్రీను, నర్సింహా, చందూ నాయక్, సలీం, పిఎసిఎస్ .డైరెక్టర్ మల్లేష్,గ్రామ శాఖ అధ్యక్షులు గోవింద్, రవి, దాసరి రాజు, మార్కెట్ డైరెక్టర్ హన్మ నాయక్, ముషాఫర్, సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మునుకుంట్ల.శేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు జహంగీర్, రియాజ్ పాషా, తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంఎడిఓ సుజాత, డిప్యూటీ తహసీల్దార్ శంశోద్దీన్,మండల అధికారులు,ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

***మిర్యాలగూడటౌన్ :*** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పేద



మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామంలో రేషన్ దుకాణం నందు ఉచిత రేషన్ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని భిక్షం, సీనియర్ నాయకులు గుండా శ్రీనివాస్, కర్ణం నాగేశ్వరరావు, నర్సింగుల రామయ్య, మైనం సోమయ్య పాల్గొన్నారు.

# భోజన సదుపాయం కల్పించడం పట్ల హర్షం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించడం పట్ల మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్ హర్షం వ్యక్తం చేశారు. శుక్ర వారం గ్రంథాలయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా నారా యణ అమిత్ మాట్లాడుతూ గ్రంథాలయంతో పాటు ఏరియా ఆసుపత్రిలో కూడా భోజన సదుపాయం కల్పించాలన్నారు. విద్యార్థులకు భోజన సదుపాయం కల్పిస్తున్న రైస్ మిల్లర్స్, లయన్స్‌క్లబ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు నావంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యార్థులు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, రైస్ మిల్లర్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, బీసీ ఉద్యమనేత కోల సైదులుగౌడ్, బి.ఎం. నాయుడు, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మునగాల, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మునగాల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కు



సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగుతామని తెలియజేస్తూ సమ్మె నోటీస్ ను ఇవ్వడం జరిగినది. గ్రామ పంచాయితీలలో 40 సంవత్సరాల నుండి పంచాయితీలనే నమ్ముకుని సేవలు చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, కనీస వేతనం అమలు చేయడం లేదని, ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించాలని, అట్లాగే కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి ప్రభుత్వమే కార్మికులకు వేతనాలు చెల్లిస్తారని ప్రకటించడం జరిగింది వెంటనే కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి వాసిమేకల వెంకటేశ్వర్లు, యూనియన్ మండల్ అధ్యక్షులు ఎల్.నాగార్జున, కార్యదర్శి మామిడి వెంకటేశ్వర్లు, నాయకులు ధారా రవికుమార్, శంకర్, షేక్ సైద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# నేడే జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మెగా జాబు మేళా

## యువకులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్ఐ బి.యాదయ్య

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి పిఎస్ పరిధిలో గల నిరుద్యోగ యువతీ యువకులకు ఒక గొప్ప అవకాశం. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్, ఐపీఎస్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిర్వహించబడుతుంది. ఇట్టి జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ యొక్క నైపుణ్యం ఆధారంగా ఉద్యోగాలు పొందాలని చింతపల్లి పోలీస్ వారు కోరుతున్నారు. దీనికి నిరుద్యోగ యువతీ యువకులు చేయవలసింది. కనీస విద్య అర్హత పదవ తరగతి ఉండి వారి యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలి. వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నాయి. జాబ్‌లో సెలెక్ట్ అయిన వారందరికీ, ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అపాయింట్మెంట్ లెటర్ మంచి శాలరీ ప్యాకేజ్ తో ప్రకటించ బడుతుంది. చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 34 గ్రామపంచాయితీలు, 23 హమ్లెట్స్ గలవు ప్రతి గ్రామపంచాయితీ నుండి కనీసం 10 మంది పైగా జాబ్ మేళాలో పాల్గొని అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందుతారని ఆశిస్తున్నాము. యువత ఖాళీగా ఉంటూ చెడు ధోరణి వైపు వెళ్లకుండా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరూ, వారి కుటుంబానికి సమాజానికి మేలు చేసేలా ఈ అవకాశం కలగజేస్తుందని ఆశిస్తున్నాము. చింతపల్లి పిఎస్ ఎస్ఐ 8712670230, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712675858.

## సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్ లపై

# యువత అప్రమత్తంగా ఉండాలి

## సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్



నూతనకల్, మేజర్ న్యూస్ : మద్యపానం, ధూమపానం, మాదక ద్రవ్యాల వాడకం ఆరోగ్యానికి హానికరం అంటూ యువత గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్ లకు గురై జీవితాలను ఆగం చేసుకోవద్దని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువతకు అందిస్తుందని శుక్రవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ కళాబృందం సభ్యులు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృం దం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నల్లెడ తిరుమల్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు హైదరాబాదులోని బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో శుక్రవారం నిర్వహించగా మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నల్లెడ తిరుమల్ రెడ్డి దయాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బాలాజీ నాయక్, చిత్తలూరి కార్తీక్ గౌడ్, గణేష్ నాయక్, నిషిత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు స్టేను స్వాగతిస్తున్నాం

## సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలనే ప్రయత్నంలో చెట్లను తొలగించి భూమిని చదును చేసి జంతువులకు, జీవరాశులకు తీవ్ర ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడుతున్నది, దీనికి వ్యతిరేకంగా ఉద్యమించిన విద్యార్థులపై లాటి చార్జీలు చేసి అక్రమ కేసులు పెట్టి జైల్లకు పంపిందనీ, ఇట్టి చర్యలను నిలిపివేయాలని సుప్రీంకోర్టు స్టే విధించడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తున్నదనీ సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ స్టేను దృష్టిలో పెట్టుకుని భూముల వేలం వేసే ప్రక్రియను ఉపసంహరించు కోవాలని విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, వీరికి మద్దతుగా నిలిచిన సిపిఎం ప్రజాసంఘాల నాయకులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను చేపట్టినట్లయితే భవిష్యత్తులో ప్రభుత్వం పై విద్యా ర్థులు, మేధావులు, ప్రజా సంఘాలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తారని హెచ్చరించారు.

# లక్ష్మణ్ దశదినకర్మకు హాజరైన మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కారింగుల యాకసాయిలు తనయుడు కారింగుల లక్ష్మణ్ ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి దశదినకర్మ కార్యక్రమానికి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. మృతుడు లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఉప్పుల పాపయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య, నాయకులు సురిగి రామచంద్రు, మూడ్ మోహన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ తుకారాం నాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : గిరిజన ముద్దుబిడ్డ సీనియర్ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కు మంత్రి పదవి కేటాయించాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ తుకారాం నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు . ఎమ్మెల్యే గా రెండుసార్లు, జెడ్పి చైర్మన్ గా పని చేసిన అపార అనుభవం ఉన్న ఎమ్మెల్యే బాలు నాయక్‌కు రాబోయే మంత్రివర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు. గత 40 సంవత్సరాల నుండి దేవరకొండ నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కలేదని ఈసారైనా ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను తీర్చాలన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజల మనిషని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా బాలన్న అంటే నేనున్నా అనే మంచి మనసున్న నాయకుడు అని కొనియాడారు .దేవరకొండ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలు, దేవరకొండ పర్యాటక కేంద్రంప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ద్వారానే సాధ్యమన్నారు . ఈ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ఎల్బీసీ పూర్తి అయ్యి ఈ ప్రాంతం సస్య శ్యామలం కావాలంటే మంత్రి పదవి కేటాయించడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటుందని తెలిపారు.

## పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో

# సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం

## ఎమ్మెల్యే బాలు నాయక్





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజక వర్గంలోని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించి, లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు అని అన్నారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తాం. అందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుంది. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. ఏ ప్రభుత్వాలున్నా ఈ సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని అన్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి నల్గొండ జిల్లాలో అత్యధికంగా సన్నబియ్యం పండిస్తున్నారని అన్నారు. అనంతరం కొండమల్లేపల్లి పట్టణంలో పలు కాలనిలో సీసీ రోడ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మాధవి, డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి, పాక్స్ చైర్మన్ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియా నాయక్, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ లాలు నాయక్, డీటీసీఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డిఎల్ పి ఓ శంకర్ నాయక్, హౌసింగ్ పీడీ రాజ్ కుమార్, తహసీల్దార్ అన్వర్ హుస్సేన్, శ్రీనివాస్ ,ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లాలు, మాద్గుల యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ సురేష్ ద్రస్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవని పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలం సంజీవని పాఠశాల లో 2024-2025 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది... విద్యార్థులు పాఠశాలతో ఇన్ని సంవత్సరాల తమ అనుభవాన్ని పంచుకోవడం జరిగింది...ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భావొద్వేగానికి గురయ్యారు...విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత స్థితికి చేరుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రాజా ఆశించారు... పాఠశాల వదిలి వెళ్తున్నామనే బాధ ఒక వైపు ఉన్నత చదువుల కొరకు వెళ్తున్నందుకు సంతోషం ఒక వైపు విద్యార్థుల్లో కనపడింది... ఈ కార్యక్రమం లో ఫాదర్ రాజా, పాఠశాల సిబ్బంది వెంకటమ్మ, చందన, శైలజ, రమేష్ ఆనంద్ ఫాదర్ బాల, ఫాదర్ బాలత్, రవి, రాము, అరుణ, సరిత, అలేఖ్య, సైదాబ్, మిషాబా, ప్రైమరీ పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వం పాటించే దేశం మనది

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెన్ పహాడ్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరే కంటి రవి మాట్లాడుతూ భారతదేశం విభిన ధర్మాలకు, మతాలకు, జాతులకు వారి వారి సంప్రదాయాలను స్వేచ్ఛ గా నిర్వహించుకునే భిన్నత్వంలో ఏకత్వం ను పాటిచే దేశం అని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఏక్ భారత్‌బి శ్రేష్ఠ్ భారత్ , హార్యాన్వి భాష కుసంబంధించిన హిందీ భాషలో ఉపన్యాసం అద్భుతం , హిందీ దేశ భక్తి గీతాలు విద్యార్థులు ఆలపించడం, పంజాబ్ బి తెలంగాణ రాష్ట్ర ప్రజల విభిన్న సంస్కృతులను చిత్ర ప్రదర్శన ప్రశంసనీయం ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుడు జి. ఆనంద భాస్కర్ సార్ ను, విద్యార్థులు స్వేత, లహరి, హాని, అను, లిఖిత, పవిత్ర, సన, అయేషా ,లను ప్రదానోపాయయులు మరియు ఉపాధ్యాయినిబి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు...



### శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి

## మాజీ ఎమ్మెల్యే పైళ్లకు ఆహ్వానపత్రిక అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరు కావల్సిందిగా కోరుతూ ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్‌లు,మాజీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్, నాయకులు యాఖరి రమేష్,జంగా సతీష్,టంగుటూరి గణేష్,పొన్న పాండు, పర్వతం నరసింహ,మెరుగు విజయ,తదితరులు పాల్గొన్నారు. శ్రీ గామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే శ్రీ పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి తన వంతు సహాయంగా లక్ష రూపాయల విరాళం ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కొలనులావణ్యదేవేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,మాజీ ఉప సర్పంచ్ బానోతు నరేందర్,జగదీస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల శ్రీశైలం,పెంటయ్య,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## కళ్యాణ లక్ష్మీచెక్కుల పంపిణీ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలం కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలానికి సంబంధించిన 74 కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న కళ్యాణలక్ష్మీలను లబ్ధిదారులకు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఆడబిడ్డను 18 సంవత్సరాల వరకు చదివించాలని, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు, గంగుల వెంకట్ రాజీ రెడ్డి, పూస బాలనర్సింహ్మా, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహన్, జింకనల ప్రభాకర్,వనం చంద్రశేఖర్, మాదూరి జ్యోతి, పెద్ద బోయిన వెంకటేశం, దిండిగళ్ళ సత్తయ్య,పున్న రమేష్, రామిని రమేష్, ఎండి అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న రాజుకు ఉగాది పురస్కారం అందచేత

చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన గాయకులు పోలోజు రాజుకు ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉగాది పురస్కారం ప్రధానం చేయనున్నారు. తెలంగాణ భాష సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఈ పురస్కారం ప్రధానం చేయనున్నారు. గానంలో ఆధ్యాత్మికంగా,సాంఘీక సేవా కార్యక్రమంలో పద్యాలు,గానంతో వారు యొక్క అద్దం పట్టాయి.

## సూర్య కథనానికి అపూర్వ స్పందన

### – రోడ్డు స్థలాలను ఆక్రమించిన అనే కథనంపై స్పందించిన మండల పంచాయతీ అధికారులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చల్మెడ గ్రామంలో రోడ్డు స్థలాలు ఆక్రమించి ఇంటి ముందట గోడలు(అరుగులు) వేయడం వలన లారీ, స్కూల్ బస్సులు, బైకులకు ఇబ్బందిగా మారి రాకపోకలకు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారన్నారనీ గురువారం గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగ సుదకు పిర్యాదు చేశారు. ఇట్టి విషయమై శుక్రవారం సూర్య దినపత్రికలో రోడ్డు స్థలాలను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ కథనం ప్రచురించింది. సూర్య కథనంపై స్పందించిన మండల పంచాయతీ అధికారిణి కె.స్వరూప రాణి చల్మెడ గ్రామానికి వెళ్ళి గ్రామ కార్యదర్శితో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రోడ్డు స్థలాలు ఆక్రమించిన వారినీ హెచ్చరిస్తూ వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. తొలగించనీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి గ్రామ కార్యదర్శిని పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు స్థలాలను ఆక్రమించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వెలుగులోకి తీసుకువచ్చిన సూర్య దినపత్రికకు మండల సూర్య ప్రతినిధికి, స్పందించిన మండల అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గురుకుల పాఠశాల ప్రవేశాల కొరకు నిర్వహించిన టిజీసెట్ 2025 ఫలితాలు శుక్రవారం వెల్లడించారు. అందులో భాగంగా మండల కేంద్రమైన హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాల తన సత్తా చాటింది. 9 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కోటేశ్వరరావు తెలిపారు. బి.రేణుక, వై.శశికళ, వి.గాయత్రి, కె.సంజన,సిహెచ్ సంతోష్,టి.రిషి,టి. యశ్వంత్,వి.లక్ష్మీనారాయణ ,ఎం.చరణ్ రాజు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. 9 మంది విద్యార్థులు గురుకుల ఫలితాల్లో 9 మంది విద్యార్థు ఎన్పిక ఉపాధ్యాయినీలు వింధ్య ,పూర్ణిమ సమిష్టి కృషి వలనే సాధించడం జరిగిందన్నారు. విద్య ఆరంభం నుండి ఆ విద్యార్థుల పట్ల ప్రత్యేక తరగతులు, వారాంతపు పరీక్షలు నిర్వహిస్తూ పాత మోడల్ పేపర్లను వ్రాయిస్తూ ఎప్పటికప్పుడు వారి ప్రగతిని లెక్కిస్తూ ముందు సాగారు. ద్వితీయ లిస్ట్‌లో మరో విద్యార్థిని త్రివేని ఎంపిక అవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాల్లో 9 మంది విద్యార్థులు విజయం సాధించ డానికి కృషి చేసిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులను తల్లి దండ్రులు, గ్రామపెద్దలు అభినందించారు. సూర్యాపేట జిల్లాలో మేళ్లచుర్వు మండల ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థులు మంచి విజయాన్ని సాధించేందుకు కృషి చేసిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఎంఈవో అభినందించారు.



## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను న్యాయవాదులు డిమాండ్ చేశారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది నూతి సురేష్‌పై కొందరు దుండగులు ఇనుప రాడ్డులతో దాడిచేసి దారుణంగా గాయపరచిన సంఘటనను తీవ్రంగా ఖండి స్తూ నిరసగా శుక్రవారం కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో న్యాయవాదులపై భౌతికదాడులు అధికమయ్యాయని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ముఖ్యంగా న్యాయవ్యవస్థకు గొడ్డలి పెట్టు అన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి రూపొందించబడిన చట్టాలను గౌరవిస్తూ విధేయులుగా ఉంటూ తమ వద్దకు వచ్చిన కక్షిదారులను రక్షించుకొనుట కొరకు చట్టప్రకారం విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులపై భౌతికదాడులు జరపడం అత్యంత బాధాకరమన్నారు. ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విధుల బహిష్కరణ కార్యక్రమానికి సహకరించాలని బార్ అసోసియేషన్ తీర్మాన కాపీలను రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి భవ్యశ్రీలకు అందచేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, సుంకర ప్రదీప్తి, తెప్పని లక్ష్మి, చేకూరి శృతి, కుక్కడపు బాలకృష్ణ, దూళిపాళ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, చక్రల వెంకటేశ్వర్లు, కొట్టు సురేష్, పాలేటి శ్రీనివాసరావు, యాదగిరి, బానోతు శ్రీనునాయక్, నాగూర్‌పాషా, శివ పాల్గొన్నారు.

## మద్దతు ధర అందపోవడంతో మనోవేదనకు గురవుతున్న రైతులు



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః అత్యధిక రైస్‌మిల్లులు ఉన్న మిర్యాలగూడలో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని బీసీ యువ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్‌లో బీసీ యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్ట ప్రాంతాలకు చెందిన రైతులు రైస్‌మిల్లులకు ధాన్యం అమ్మడం జరుగుతుందని, గతంలో ధాన్యానికి రూ.2700 ధర పలికినప్పటికి నేడు మాత్రం రూ.2200 మాత్రమే ధాన్యానికి ధర చెల్లిస్తూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడంతో రైస్ మిల్లర్లు సిండికేట్‌గా మారి రోజువారి ధాన్యం ధరలు తగ్గిస్తున్న కూడా ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మార్కెట్ బియ్యం ధర 6 వేలు పలుకుతున్నప్పటికి రైతు దగ్గర ధాన్యం రూ.2200 మాత్రమే కొనుగోలు చేయడంలో రైతుల కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులు పండించిన ధాన్యంకు మద్దతు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో దాసరాజు, సిద్ధంరాజు, భాస్కర్, గంగాధర్, అంజిగౌడ్, ఉపేందర్,సుదర్శన్ పాల్గొన్నారు.